# 8. బావా! బావా! పన్నీరు


## పాఠం



బావా! బావా! పన్నీరు
బావను పట్టుకు తన్నేరు



వీధీ వీధీ తిప్పేరు
వీసెడు గంధం పూసేరు



చావడి గుంజకు కట్టేరు
చప్పిడి గుద్దులు గుద్దేరు



పట్టెమంచం వేసేరు
పాతిక గుద్దులు గుద్దేరు
నులకమంచం వేసేరు
నూరు గుద్దులు గుద్దేరు!


## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

(ఆ) పాఠంలోని బొమ్మలను చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

(ఇ) బంధువులంటే చుట్టాలు. మీ బంధువుల పేర్లు కొన్ని చెప్పండి.

## చదవండి




(అ) బొమ్మను చూడండి. దానికి సంబంధించిన వాక్యాలు పాఠంలో గుర్తించండి. చదవండి.

(ఆ) పన్నీరు, తన్నేరు వంటి ప్రాసపదాలు గేయంలో గుర్తించండి. చదవండి.

(ఇ) కింది పదాలు చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ముద్ద | - | గద్ద | కప్ప | - | గొప్ప |
| చద్ది | - | రద్దీ | దుప్పి | - | చప్పిడి |
| గద్దె | - | మిద్దె | చెప్పు | - | పప్పు |
| కన్ను | - | మన్ను | ఉప్పెన | - | కుప్పెలు |

(ఈ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలో తేడాలు గుర్తిస్తూ చదవండి.



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ముద | - | ముద్ద | 4. | కప | - | కప్ప |
| 2. | గుదులు | - | గుద్దులు | 5. | తిపేరు | - | తిప్పేరు |
| 3. | మదెల | - | మద్దెల | 6. | కపు | - | కప్పు |

© SCERT not to be republished

**(ఉ) కింది పదాలు చదవండి. జతపరచండి. రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | ఎద్దుల | మోత | 1. ........................ |
| 2. | మద్దెల | బండి | 2. ........................ |
| 3. | పప్పు | జత | 3. ........................ |
| 4. | చెప్పుల | చారు | 4. ........................ |

**(ఊ) కింది అక్షరాలను కలుపుతూ పదాలు చదవండి. రాయండి.**

అ, పొ, చె, మె → ట్టు

________________
________________
________________
________________

ఎ, ము, గు, ప → ద్దు

________________
________________
________________
________________

మొ, కు, చి, తె → ప్ప

________________
________________
________________
________________

మి, గ, అ, వి → ద్దె

________________
________________
________________
________________

©SCERT not to be republished

**(ఎ) కింది వాక్యాలలో కొన్ని అక్షరాలకు ఒత్తులు లేవు. సరయిన ఒత్తులు చేర్చండి. చదవండి.**

1. చెటు తొరలో పాలపిట
2. ఎదుల బండి పోతూ ఉంది.
3. పెదలమాట చదిమూట
4. ఉపులేని పపు చపగా ఉంటుంది.





## రాయండి

**(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.**

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ద్ద | ద్దా | | | | | | | | | | | |
| ప్ప | ప్పా | | | | | | | | | | | |


ఉదా: (ద్ద) గద్ద   (ద్ది) చద్ది   (ప్ప) మొప్ప   (ప్పు) ఉప్పు   (ద్దు) ఎద్దు

______ ______ ______ ______ ______


______ ______ ______ ______ ______


______ ______ ______ ______ ______

**(ఆ) బొమ్మలకు బదులుగా పదాలతో వాక్యాలు చదవండి. రాయండి.**

1.  బెకబెక అంటుంది. ..............................

2. తాత  కొన్నాడు. ..............................

3. పాప  లో చూసి బొట్టుపెట్టుకుంది. ..............................

4.  బండిని లాగుతుంది. ..............................

**(ఇ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| అ | క | ము | వె |
| గ | న్న | ఉ | ప్పు |
| సు | ప్ప | ల్ల | ద్ద |
| (ర | ప | ట్ట | ం |


ఉదా: అల్లం

______ ______

______ ______

______ ______

______ ______



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**(ఈ) కింది వాక్యాలలోని పదాల వరసను సరిచేసి అందంగా గీతలలో రాయండి.**

1. పెట్టింది సీత దుద్దులు చెవులకు.

2. దుప్పటి తమ్ముడికి కప్పాడు మారుతి.

3. భవాని కుట్టింది అద్దాలు పావడాకు.

4. చెప్పకూడదు ఎప్పుడూ అబద్ధాలు ఎవరూ.

**(ఉ) కింది పదాలు ఆధారంగా వాక్యాలు రాయండి.**

ఉదా: గట్టు - చెట్టు

గట్టు పైన చెట్టు ఉంది.

1. చెట్టు - పిట్ట

2. పిట్ట - పుల్లలు

3. పుల్లలు - గూడు

4. పిట్ట - పిల్ల

© SCERT not to be republished

# స్నేహం


చదువు - ఆనందించు




ఒక కుందేలు, కోతి స్నేహంగా ఉండేవి.




ఒక రోజు కుందేలు బావిలో పడిపోయింది.





అది కోతి చూసింది.




కోతి ఊడను పట్టుకొని వేలాడింది.




కుందేలు కోతి తోకను పట్టుకుంది.




కోతి తోకను పట్టుకొని కుందేలు పైకి చేరింది.